# A.EVENTS @ LBRCE:



*Director speaking at the inaugural session*

**Personality Development & Career Orientation Programme**

Conducted a Two-Day workshop on "**Personality Development & Career Orientation",** under the aegis of Career Guidance and Training Dept for B.Tech & MCA Students during $3^{rd}$-$4^{th}$ Nov'15. Dr.Badri Narayana, Expert Personality development trainer and Mentor acted as the Resource person in the programme..

**"Water Conservation & Management": A new frontier towards sustainable development**

Conducted a One-Day workshop on "Water Conservation & Management" for Civil Engineering students on $17^{th}$Nov'15. Sri.A.Prasada Rao, Deputy Director, Ground Water Department, Vijayawada was the resource person for the programme.



*A snapshot of the workshop*



*A snap from the Inaugural of the MTA*

**MTA Certification Programme**

Conducted Microsoft Technology Association (MTA) certification programme under the joint aegis of Microsoft Innovation Center, MCA dept & CSI Student Branch from 21st to $29^{th}$ Nov'15.

**One week FDP @ MECH DEPT.**

**Dept. of Mechanical Engineering conducted a** One-Week FDP for Students and faculty of the the Dept. on **"Teaching Methodology for Classical Thermodynamics"** during **23th -$28^{th}$ Nov'15.** Sri.G.R.K.Gupta, Professor, NIT Warangal was the Resource person.



**Managing Trustee Sri. L.JayaPrakash Reddy@ the inaugural**

# B. DEPARTMENT ACTIVITIES:

## I. Research Activities (*Papers Published / Grants Received/ Facilities developed*):

***Dept. of MECH***

1. Mr.B.Chaitanya received a grant of Rs21,69,600/- for the project titled ***"Experimental Studies on influence of Cognitive & Visual Distractions in Motor Vehicle Drivers Leading to Accidents"*** from **Department of Science & Technology, Government of India** for the period of 2015-2018.

## *II. Guest lectures / Workshops / Conferences / Seminars*

***Dept. of EIE***

***1.*** Prof.S.Mohan, former Professor, Dept.of Instrumentation & Applied Physics at IISC, Bangalore visited National MEMS Design Center (NMDC) on 6th Nov'15.and reviewed the progress of the funded projects in the Center.



***Prof.Mohan interacting with others @ the review meeting***

***Dept. of EEE***

1. Dr.N.V.Subha Rao,Professor attended a Two-Day National Workshop on **"Planning Operation & Control of Microgrid-1[POCMGRID-2015]"** at A.U college of Engineering during 26th -27th NOV'15.

2. Mr.S.Prem Kumar,Sr.Asst.Prof attended a One-Week Training program on **"Power Electronics and Drives for Vehicular Systems – Technology Status & Future Trends"** at Osmania University,Hyderabad during 23rd – 28th NOV'15.

***Dept. of IT***

1. Dr.S.Naganjaneyulu, Mrs.S.Nagamani attended FDP on **"Pervasive and Mobile Computing**" at NIT Warangal during 24th Nov' - 3rd Dec'15

***Dept. of MECH***

1. B.V.Bhargavi, J.Leela Krishna & B.Sudheer Kumar participated in a Two-Day DST-sponsored National Seminar on "**Mechatronics & Mems**" during 6th- 7th Nov'15.

2. Dr.K.Dilip Kumar participated in an AICTE-sponsored short term course on "**Theoretical and Computational Fluid Dynamics**" organized by the Department of Applied Mechanics & Mechanical Engineering at the Centre for Continuing Education Indian Institute of Technology Madras, Chennai during 23rd- 27th Nov'15.

***Dept. of ECE***

1. Mr. P. Rakesh Kumar & Mr. P. Venkateswa Rao attended a FDP on "**Lines & Waves:The Transmission Of Energy"** at NIT, Warangal during 31st Oct- 9th Nov'15.

***Dept. of CSE***

1. L.V.Krishna Rao & N.Srinivasa Rao attended a Workshop on "**Mobile computing**" conducted byNIT Warangal, 24th Nov- 3rd Dec'15.
2. D.Srinivasa Rao attended an AICTE-sponsored FDP on " **Machine Learning**" at VR Sidhartha Engg.College, Vijaywada during 16th -27th Nov'15.

## C. STUDENT ACTIVITIES AND ACHIEVEMENTS :

***Dept. of CIVIL***

1. II B.Tech students visit *Balaji RMC Plant in Vijayawada on* 26th Nov'15.




Real time learning experience @ *RMC Plant*

**DEPT. OF CSE**

| Mr.A.Anji Reddy, III B.Tech selected as Microsoft Student Partner for A.Y.2015-16.  | K.Prasanna kumar won the GOLD Medal in BODY BUILDING Championship conducted by EAST.GODAVARI District Administration.  |
|---|---|
| **Anji Reddy being congratulated by the Director** | The Sports achiever posing with the Director & others |

**DEPT. OF EEE**

1. III B.Tech students qualified in screening test for "e-yantra Robotics Competition" conducted by IIT Bombay.
2. M.Tech final year students attended a Training program on "Solor Panel Installation & Maintainance" in Smart Brains at Hyderabad under 'PMKVY' from 20th Sept - 30th Oct'15 2015.

**DEPT. OF MBA**

1. Bagged prizes in SPARTNS 2K15, a Two-Day National-level meet organized by the Department of Business and Management Studies at GEC, Gudlavalleru during 20th-21st Nov'15.



Prize winners posing with the Director

## D. <u>PLACEMENT ACTIVITIES:</u>

**Financial Software & Systems(FSS)** selects 3 IV B.Tech students as Software Engineers from the off-campus drive at K.L.University, Vaddeswaram , Guntur during 4th- 5th Nov'15




..

**Achievers sharing their moments of joy with the Director & Others**

## E. NSS ACTIVITIES:

- Organized in Tree Plantation Programme at college premises & LHR Stadium on 12th Nov'15.



Green initiatives: Planting of saplings underway

- Organized Children's Day celebration at Pondugala MPUP School by conducting many games and cultural activities for children. Director Dr.E.V.Prasad, Sri.K.Timma Reddy, NSS Programme officer and NSS volunteers participated in this programme.




Fulfilling Social responsibility at the Grassroots

## Games & Sports

- Annual Inter-Departmental Games for faculty , staff and students inaugurated by The Director on 13th Nov'15.



***Striving for a healthy body & spirit***

## *LBRCE IN NEWS*

### ప్రణాళికలు రూపొందించుకోవాలి



మాట్లాడుతున్న బద్రి నారాయణ

**మైలవరం, న్యూస్‌టుడే:** విద్యార్థి దశ నుంచే భవిష్యత్ కోసం సరైన ప్రణాళికలు రూపొందించుకోవాలని వ్యక్తిత్వ వికాస నిపుణుడు డా. బద్రి నారాయణ సూచించారు. లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో కెరీర్ గైడెన్స్, శిక్షణ విభాగం ఆధ్వర్యంలో వ్యక్తిత్వ వికాసం, జీవిత లక్ష్యాలు అంశంపై నిర్వహించిన సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొని పలు వివరాలు తెలిపారు. శిక్షణ వల్ల విద్యార్థుల్లో పోటీతత్వం పెరుగుతుందని, పెంచుకోవాల్సిన ఆవశ్యకత ఉందని చెప్పారు. సరైన ప్రణాళికల ద్వారా పోటీ ప్రపంచంలో రాణించగలరని అన్నారు. వివేకానందుని ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. కళాశాల డైరెక్టర్ ఈవీ ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసం ఎంతో ముఖ్యమని తెలిపారు. విద్యార్థి దశ నుంచే అన్ని రంగాల్లో ముందుండాలని, దాని ద్వారా సృజనాత్మక శక్తి పెంచుకోవచ్చని అన్నారు. కార్యక్రమంలో మొదటి, ద్వితీయ సంవత్సర విద్యార్థులు పాల్గొన్నారు.

### క్యాంపస్ రిక్రూట్‌మెంట్‌లో ఎల్‌బీఆర్‌సీఇ విద్యార్థుల ఎంపిక



విశాలాంధ్ర - మైలవరం : గుంటూరు జిల్లా, వడ్డేశ్వరంలోని కెల్ యూనివర్సిటీలో ప్రముఖ మల్టీ నేషనల్ కంపెనీ ఫైనాన్షియల్ సాఫ్ట్‌వేర్ సిస్టమ్స్ వారు ఈ నెల 4, 5 తేదీలలో నిర్వహించిన ఆఫ్ క్యాంపస్ రిక్రూట్‌మెంట్‌లో ఎల్‌బిఆర్‌సిఇకి చెందిన ముగ్గురు విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల డైరక్టర్ డాక్టర్ ఇవి ప్రసాద్ తెలిపారు. ఈ రిక్రూట్‌మెంట్‌లో వివిధ కళాశాలలకు చెందిన 1100 మంది విద్యార్థిని, విద్యార్థులు పాల్గొనగా అందులో ఎల్‌బిఆర్‌సిఇకి చెందిన ముగ్గురు ఫైనలియర్ బిటెక్ విద్యార్థులు సాఫ్ట్ వేర్ ఇంజినీర్స్‌గా ఆకర్షణీయమైన జీతంతో ఎంపికయ్యారని తెలిపారు. వీరిని కళాశాల మేనేజింగ్ ట్రస్ట్ లకిరెడ్డి జయప్రకాశ్‌రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్‌ఆర్‌ఎం రెడ్డి, డైరక్టర్ డాక్టర్ ఇవి ప్రసాద్, ప్లేస్‌మెంట్ ఆఫీసర్లు కె శ్రీనివాస్, ఎంఎస్ చక్రవర్తి, అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు అభినందించారు.

### మెమ్స్ రీసెర్చ్ సెంటర్‌కు సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ



**మైలవరం :** మైలవరం లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలోని మెమ్స్ రిసెర్చ్ సెంటర్ సెంటర్ ఆఫ ఎక్సలెన్సీ అందుకోబోతున్నట్లు కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఈవీ ప్రసాద్ తెలిపారు. బెంగళూరు ఐఐఎస్‌సీ ప్రొఫెసర్ ఎస్ మోహన్, ఆంధ్రవిశ్వవిద్యాలయంకు చెందిన ఇన్‌స్ట్రుమెంటేషన్ టెక్నాలజీ విభాగాధిపతి డాక్టర్ వీవీ రామకోటిరెడ్డి శనివారం కళాశాలను సందర్శించారు. కళాశాలలోని ఇన్‌స్ట్రుమేంటేషన్‌కు విభాగానికి చెందిన నేషనల్ మెమ్స్ డిజైన్ సెంటర్‌ను వివిధ విభాగాలకు చెందిన రిసెర్చ్ సెంటర్లను వారు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా రామకోటిరెడ్డి మాట్లాడుతూ మెమ్స్ సెంటర్‌లో జరుగుతున్న ప్రాజెక్టులను వాటి అభివృద్ధిని గురించి తెలుసుకుని, సెంటర్‌కో-అర్డినేటర్ డాక్టర్ సత్యనారాయణను అభినందించారు. మెమ్స్ రిసెర్చ్ సెంటర్‌కు సెంటర్ అఫ్ ఎక్సలెన్సీ రావటానికి కృషి చేస్తానన్నారు. అనంతరం కార్యక్రమంలో భాగంగా వివిధ విభాగాలకు చెందిన యంగ్ సైంటిస్ట్ ప్రాజెక్టుల పురోగతులను సమీక్షించారు. ఇనుస్ట్రుమేంటేషన్ విభాగానికి చెందిన అధ్యాపకులకు పరిశోధన నిమిత్తం ఐఐఎస్‌సీలో ల్యాబ్ సదుపాయాలను వినియోగించుకునే అవకాశం కల్పిస్తామని తెలిపారు. కళాశాలలో పరిశోధనాభివృద్ధికి కృషి చేస్తున్న ప్రసాద్‌ను, ఇనుస్ట్రుమేంటేషన్ విభాగాధిపతి ఆంజనేయులును వారు అభినందించారు.

### మైక్రోసాఫ్ట్ స్టూడెంట్ పార్టనర్‌గా విద్యార్థి ఎంపిక

**మైలవరం:** స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో సీఎస్ఈ తృతీయ సంవత్సర విద్యార్థి ఎం. అంజిరెడ్డి జాతీయస్థాయిలో 2015-16 విద్యార్థి సంవత్సరానికి గానూ మైక్రోసాఫ్ట్ స్టూడెంట్ పార్టనర్‌గా ఎంపికైనట్లు కళాశాల డైరెక్టర్ ఈవీ ప్రసాద్ తెలిపారు. ఎంపికైన విద్యార్థి వివిధ కళాశాలల్లో మైక్రోసాఫ్ట్ తరపున వివిధ రకాల వర్క్‌షాపులు, హాక్‌థాన్ కార్యక్రమాలను నిర్వహించే అవకాశం ఉంటుందని తెలిపారు. మైక్రోసాఫ్ట్ విర్చువల్ అకాడమీ ద్వారా మూడు ఆన్‌లైన్ కోర్సులకు హాజరై పరీక్ష రాయటం జరుగుతుందని తెలిపారు. ప్రతిభతో ఎంపికైన విద్యార్థిని సోమవారం కళాశాలలో డైరెక్టర్, మిక్ ఇన్‌ఛార్జి ఎన్. శ్రీరాం, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు.



విద్యార్థిని అభినందిస్తున్న డైరెక్టర్

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత



మొక్కలు నాటుతున్న కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఈవీ ప్రసాద్, విద్యార్థులు

మైలవరం : పర్యావరణ పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత అని ఎల్‌బీఆర్ సీఈ డైరెక్టర్ డాక్టర్ ఈవీ ప్రసాద్ తెలిపారు. మైలవరం లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం రాష్ట్రప్రభుత్వం చేపట్టిన వనమహోత్సవం కార్యక్రమంపై విద్యార్థులకు అవగాహన కల్పించి కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న వాతావరణాన్ని కాలుష్య రహిత వాతావరణంగా మార్చటానికి ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా మొక్కలు నాటాలనిసూచించారు. కళాశాల ఇన్‌స్ట్రక్చర్ డైరెక్టర్ కె. తిమ్మారెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత వాతావరణంలో పెనుమార్పులు సంభవిస్తున్నాయని పర్యావరణ పరిరక్షణపై గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు వివరించి వారిలో చైతన్యం కల్పించాలన్నారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి పి. అశోక్‌రెడ్డి మాట్లాడుతూ మొక్కలు నాటడం వల్ల వాతావరణం పరిశుభ్రంగా ఉంటుందని, స్వచ్ఛమైన గాలి వస్తుందని నీటి కాలుష్యాన్ని నివారించవచ్చునన్నారు. ఎన్ఎస్ఎస్ యూనిట్ ద్వారా ప్రజల్లో చైతన్య తీసుకువచ్చేలా సేవ కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు పాల్గొన్నారు.

## అధ్యాపకులకు, సిబ్బందికి ఆటల పోటీలు



పోటీలను ప్రారంభిస్తున్న డైరెక్టర్

**మైలవరం:** స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాల వార్షికోత్సవాల్లో భాగంగా శుక్రవారం అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందికి ఆటల పోటీలను శుక్రవారం కళాశాల డైరెక్టర్ ఈవీ ప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధ్యాపకులకు సైతం బోధనతో పాటు క్రీడలు నిర్వహించటం ద్వారా మానసిక ఉల్లాసం ఆటవిడుపుగా ఉంటుందని పేర్కొన్నారు. అందరు కలిసి ఆడటం వల్ల అందరి మధ్య సమన్వయం పెరుగుతుందని తెలిపారు. పురుషులకు క్రికెట్, వాలీబాల్, షటిల్, స్త్రీలకు షటిల్, త్రోబాల్, టెన్నీకాయిట్ పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## నెహ్రూని ఆదర్శంగా తీసుకోవాలి

**మైలవరం, నవంబర్ 14 (కెఎన్ఎన్):** ప్రతి ఒక్కరు శాంతి దూత నెహ్రూని ఆదర్శంగా తీసుకోవాలని ఎల్‌బిఆర్‌సిఇ డైరక్టర్ డాక్టర్ ఇవి ప్రసాద్ తెలిపారు. కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో బాలల దినోత్సవం సందర్భంగా ఈ నెల 13, 14 తేదీలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ దత్తత గ్రామమైన పొందుగల ఎంపియుపి స్కూల్ విద్యార్థిని, విద్యార్థులకు వ్యాసరచన, పెయింటింగ్ పోటీలను, వివిధ ఆటల పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరక్టర్ డాక్టర్ ఇవి ప్రసాద్ పాల్గొని మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సత్ప్రవర్తనతో మెలగాలని, చదువుతో మంచి నడవడికను అలవాటు చేసుకోవాలని, నెహ్రూని ఆదర్శంగా తీసుకుని వారి అడుగు జాడలలో నడవాలని ఆకాంక్షించారు. ఎల్‌బిఆర్‌సిఇ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ పి అశోక్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులకు చదువుతో పాటు పోటీ ప్రపంచంలో రాణించటానికి ఇలాంటి కార్యక్రమాలు దోహదం చేస్తాయని తద్వారా వారు భవిష్యత్‌లో వివిధ రంగాలలో రాణిస్తారని, ఈ పోటీలకు విద్యార్థిని, విద్యార్థుల నుండి మంచి స్పందన వచ్చిందని తెలిపారు. ఈ సందర్భంగా పోటీలలో విజేతలైన విద్యార్థులకు శనివారం డైరక్టర్ డాక్టర్ ఇవి ప్రసాద్ తన వ్యక్తిగత నగదుతో పాటు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు అందించిన నగదుతో బహుమతులు కొని వాటిని అందజేశారు. అనంతరం కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఎంపియుపి స్కూల్ విద్యార్థిని, విద్యార్థులకు మిఠాయిలు పంచి వారితో తమ అనుబంధాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డైరక్టర్ కె తిమ్మారెడ్డి, పొందుగల గ్రామ సర్పంచ్ టి.రాజారావు, ఎంపియుపి స్కూల్ ప్రధానోపాధ్యాయులు డివికె నాయుడు, స్కూల్ అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమం తమ స్కూల్లో నిర్వహించినందుకు ఎల్‌బిఆర్‌సిఇ మేనేజ్‌మెంట్‌కు ఎన్ఎస్ఎస్ విభాగానికి విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.




విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న డైరెక్టర్ ఈవి ప్రసాద్

**ఎంఆర్‌సి భవనంలో...**

బాలల దినోత్సవాన్ని ఎంపిపి బాజోతు లక్ష్మి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గత రెండు రోజులుగా ప్రాథమిక స్థాయి విద్యార్థిని, విద్యార్థులకు ఆటలు, పాటల పోటీలు, వ్యాసరచన పోటీలు నిర్వహించి పోటీల్లో గెలుపొందిన విజేతలుకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓ ఎల్ బాలు, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎల్‌బీఆర్సీఈలో ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్



కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభిస్తున్న ట్రస్టీ లకిరెడ్డి జయప్రకాశ్‌రెడ్డి

**మైలవరం, నవంబర్ 23 (ఆఎస్‌ఎన్):** స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో మెకానికల్, ఏరోస్పేస్ ఇంజినీరింగ్ విభాగాల ఆధ్వర్యంలో ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ఆన్ టీచింగ్ మెథడాలజీ ఫర్ క్లాసికల్ థర్మో డైనమిక్స్ అనే అంశంపై సోమవారం నుండి వారం రోజుల పాటు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కళాశాల డైరక్టర్ డాక్టర్ ఇవి ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ఎన్ఐటి రిసోర్స్‌పర్సన్ జిఆర్‌కె గుప్తా పాల్గొని మాట్లాడుతూ బేసిక్ కాన్సెప్ట్ అండ్ జీరోత్ లా ఆఫ్ థర్మో డైనమిక్స్, టర్బో మెషీన్స్ అండ్ ఇట్స్ అప్లికేషన్స్ అనే అంశాలపై వివరించారు. విద్యార్థులు మూల పాఠ్యాంశాలపై పట్టు సాధిస్తే అడ్వాన్స్‌డ్ అంశాలను కూడా సులభంగా అర్థం చేసుకోగలిగి వారి ఉజ్వల భవిష్యత్‌కు గట్టి పునాదులవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల మేనేజింగ్ ట్రస్టీ లకిరెడ్డి జయప్రకాశ్‌రెడ్డి, ప్రెసిడెంట్ శ్రీనివాసరెడ్డి, డైరక్టర్ డాక్టర్ ఇవి ప్రసాద్, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ఆర్ఎం రెడ్డి, మెకానికల్ డీన్ ప్రొఫెసర్ పి భూపాల్‌రెడ్డి, విభాగాధిపతి డాక్టర్ కె.అప్పారావు, ఏరోస్పేస్ విభాగాధిపతి డాక్టర్ పి లోవరాజు, ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ పి విజయకుమార్, వివిధ విభాగాధిపతులు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

### నేషనల్ లెవల్ మేనేజ్‌మెంట్ మీట్‌లో

## ఎల్బీఆర్‌సీఈ విద్యార్థుల ప్రతిభ



విద్యార్థులను అభినందిస్తున్న కాలేజీ డైరెక్టర్ ప్రసాద్

**మైలవరం టౌన్:** గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన నేషనల్ లెవెల్ మేనేజ్‌మెంట్ మీట్‌లో మైలవరం ఎల్బీఆర్‌సీఈకి చెందిన ఎంబీఏ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. ఈనెల 20, 21 తేదీల్లో స్పార్కన్స్-2015 పేరుతో నిర్వహించిన మీట్‌లో వివిధ విభాగాల్లో పోటీలు నిర్వహించగా అందులో మిస్టర్ స్పార్కన్స్‌లో కె.చంద్రశేఖర్ ప్రథమస్థానం, అడ్వర్‌టైజ్‌మెంట్ మేకింగ్‌లో వై.భరత్‌చంద్ర, కె.భానుప్రణీత్, ఎం. కార్తీక్‌లు ద్వితీయస్థానం, హ్యూమన్‌రిసోర్స్ ఈవెంట్‌లో పల్లవి, టి. నరేంద్రలు ప్రథమస్థానాలు సాధించారు. బహుమతులు సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు, హెచ్ఓడి ఎ.ఆదిశేషరెడ్డికి అధ్యాపక సిబ్బందికి కాలేజీ డైరెక్టర్ డా.ఇ.వి. ప్రసాద్ అభినందనలు తెలిపారు.

## సృజనాత్మకతోనే మంచి ఫలితాలు



ప్రతిభ చాటిన విద్యార్థులతో డైరెక్టర్, తదితరులు

**మైలవరం, న్యూస్‌టుడే:** విద్యార్థులు తమలోని సృజనాత్మకతను వెలికితీయటం ద్వారానే మంచి ఫలితాలు సాధించగలుగుతారని, మెరుగైన యాప్స్ తయారు చేయగలరని స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాల డైరెక్టర్ ఈవీ ప్రసాద్ పేర్కొన్నారు. కళాశాల మైక్రోసాఫ్ట్ ఇన్నోవేషన్ సెంటర్ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి వరకు విండోస్ యాప్ అభివృద్ధి కార్యక్రమం హ్యాకథాన్ నిర్వహించారు. కార్యక్రమంలో మొత్తం 137 మంది బీటెక్ ద్వితీయ సంవత్సర విద్యార్థులు 41 గ్రూపులుగా పాల్గొని 35 యాప్స్ తయారు చేశారు. అందులో సూర్యచంద్, వి. శశిధర్‌రెడ్డి, జె. సాయికుమార్ (ప్రథమ), లీలాకృష్ణ, మోహనకృష్ణ, రామ్ తులసి (ద్వితీయ), బి. అఖిల్ సాయి, ఎం. మౌలాలి, ఎస్. క్రాంతికుమార్ (తృతీయ), బి. శివనాగరాజు, వి. లోకేశ్, టీవీ రాజశేఖర్ రూపొందించిన యాప్‌కు కన్సోలేషన్ బహుమతి వచ్చినట్లు తెలిపారు. విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులకు వారం రోజుల పాటు నిర్వహించిన వర్క్‌షాప్ ద్వారా సాంకేతిక పరిజ్ఞానం పెంచుకోవచ్చని తెలిపారు. భవిష్యత్‌లో మరిన్ని కార్యక్రమాలను నిర్వహించటం ద్వారా ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని అన్నారు. సీ షార్ప్ నెట్ విధానం ద్వారా విద్యార్థులు యాప్స్ రూపొందించినట్లు ఎంవసి ఇన్‌చార్జి ఎస్. శ్రీరాం తెలిపారు. కార్యక్రమంలో డైరెక్టర్, ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు అభినందించారు.

## నీటి సంరక్షణకు నూతన ఆవిష్కరణలు అవసరం

**గ్రౌండ్ వాటర్ డిపార్ట్‌మెంట్ డిప్యూటీ డైరెక్టర్ వరప్రసాదరావు**



మాట్లాడుతున్న వరప్రసాదరావు

**మైలవరం:** నానాటికీ భూగర్భ జలాలు ఇంకిపోతున్న ఈ కాలంలో నీటి సంరక్షణకు నూతన ఆవిష్కరణలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని విజయవాడ గ్రౌండ్ వాటర్ డిపార్ట్‌మెంట్ డిప్యూటీ డైరెక్టర్ ఎ. వరప్రసాదరావు తెలిపారు. మైలవరం లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో బీటెక్ సివిల్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు నీటి సంరక్షణ, నీటి పొదుపు ఆవశ్యకత అనే అంశంపై అతిథి సందేశం ఇచ్చారు. ఈ సందర్భంగా వరప్రసాదరావు మాట్లాడుతూ జనాభా పెరుగుదల కారణంగా ప్రపంచ వ్యాప్తంగా నీటి లభ్యత తరుగుదల, తదనుగుణంగా సంతరించుకున్న పట్టణీకరణ సమస్యలను వివరించారు. బిందు సేద్యం, తుంపర సేద్యంపై విద్యార్థులకు వివరించారు. యువత నీటి సంరక్షణ, నీటి పొదుపుకు సంబంధించిన విషయాలను చిన్న చిన్న బృందాలుగా తయారై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఈవీ ప్రసాద్, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ఆర్ఎం రెడ్డి, శాఖాధిపతి డాక్టర్ వీ. రామకృష్ణ, సివిల్ డిపార్టుమెంట్ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎల్బీఆర్సీఈ విద్యార్థికి స్వర్ణ పతకం



ప్రసన్నకుమార్‌ను అభినందిస్తున్న డైరక్టర్

**మైలవరం, న్యూస్‌టుడే:** రాష్ట్ర స్థాయి బాడీ బిల్డింగ్ పోటీల్లో స్థానిక ఎల్బీఆర్సీఈ విద్యార్థి స్వర్ణ పతకం సాధించాడు. ఈ నెల 22,23 తేదీల్లో తూర్పు గోదావరి జిల్లా రామేశ్వరంలో జరిగిన 43వ రాష్ట్ర స్థాయి బాడీ బిల్డింగ్ పోటీలు నిర్వహించగా కళాశాలలో బీటెక్ సీఎస్ఈకి చెందిన కె.ప్రసన్నకుమార్ 80 కేజీల విభాగంలో స్వర్ణ పతకం సాధించినట్లు యాజమాన్యం ఒక ప్రకటనలో తెలిపింది. బెంగుళూరులో ఈ నెల 28న జరిగే సౌత్ ఇండియా బాడీ బిల్డింగ్ పోటీలకు ప్రసన్న ఎంపికయ్యాడు. ప్రసన్న కుమార్, కోచ్ పి. విక్రమ్, ఫిజికల్ డైరక్టర్ ఎస్.వి. రాజకుమార్‌ను కళాశాల డైరక్టర్ ఈవీ ప్రసాద్ అభినందించారు.